49

విషయము నెం: 285 రి.క.నెం.138/బి/ఎఫ్2

విషయము:- భూ అధిగ్రహణము - ఉడా - తుంగ్లాం గ్రామము - బ్లాకు నెంబరు-2 సర్వే నెంబరు 154 - కట్టడములతో నిర్మితమైన స్థలమును మినహాయించుట - గురించి.

ంం

ఉడా భూ అధిగ్రహణ అధికారి వారు వారి లేఖ రి.క.నెం.11/82 ఆర్.సి.8, తే.29-4-92 ఈ విధముగా తెలిపిరి. తుంగ్లాం గ్రామము బ్లాకు నెం.2 లో సర్వే నెంబర్లు 99, 154, 155, 156 మరియు 158 విస్తీర్ణము ఎ.25.64 సెంట్లునకు క్రొత్త 4(1) ప్రతిపాదనలు కలక్టరు వారు ఆమోదించి రాష్ట్ర గెజిట్ మరియు స్థానిక పేపర్లలో ప్రకటించుటకు పంపిరి. ఈలోగా సదరు స్థలములను తే.15-4-92దిన ఉడా ఉపాధ్యక్షులవారు తనిఖీ చేసి సర్వే నెంబరు 154లో పక్కా నిర్మాణములు పూర్తిగా ఉండుటచే ఆ సర్వే నెంబరు మినహాయించమని ఆదేశములు యిచ్చిరి. అందుచే సర్వే నెంబరు 154 బ్లాకు నెంబరు యొక్క 4(1) ప్రతిపాదనలో రద్దు చేయవలసినదిగా కలక్టరు వారిని కోరితిని అని తెలిపిరి. భూ అధిగ్రహణ అధికారి వారు తుంగ్లాం బ్లాకు నెంబరు 2 సర్వే నెం.154 ను మినహాయించి మరల (క్రొత్త) ప్రతిపాదనలు పంపమని ఉడా వారిని కోరిరి.

భూ అధిగ్రహణ అధికారి వారిని ఈ కార్యాలయము లేఖ తే.19-5-92లో సర్వే నెంబరు 154 ను మినహాయించి క్రొత్త 4(1) ప్రతిపాదనలు కలక్టరు వారి ఆమోదము కొరకు పంపమని కోరడమైనది.

తుంగ్లాం గ్రామము బ్లాకు నెంబరు 2, సర్వే నెం.154 విస్తీర్ణము ఎ.6.82 సెంట్లునకు భూ అధిగ్రహణము నుండి మినహాయించుటకు తీసికొనిన చర్యను ఖరారు చేయవలసినదిగా కోరడమైనది.

285. Approved and Ratified.

P. S— [signature]